మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు

ఎర్రుపాలెం: హోమం వద్ద పూజలు చేస్తున్న అర్చకులు, చింతకాని: నాగులవంచలో పూజలు చేస్తున్న టీజీవో రాష్ట్ర అధ్యక్షురాలు మమత, బోనకల్లులో..

మధిరటౌన్, అక్టోబర్ 24: పట్టణంలోని లడకబజార్‌లో దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. మహార్నవమి పండుగ సందర్భంగా మహిషాసుర మర్దిని అవతారంలో అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు పూజలు చేశారు. నిర్వహించారు. అమ్మవారికి కనకదుర్గమ్మ దేవీ అవతారంలో అలంకరించిన పట్టువస్త్రాన్ని లడకబజార్ నివాసులు దొడ్డా మురళీరాజేశ్వరి దంపతుల కుమారుడు దొడ్డ విజయ్‌కృష్ణ, గీతాగాయత్రి దంపతులు రూ.30,116లకు పొందారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

జమలాపురం ఆలయంలో..

ఎర్రుపాలెం, అక్టోబర్ 24: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. 9వ రోజు అమ్మవారిని మహిషాసుర మర్దిని, రాజరాజేశ్వరి దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామికి ప్రాతః కాల పూజలు, మహిషాసుర మర్దిని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మహాచండీ హోమం జరిపి అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం శమీపూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల విజయదేవశర్మ, ముఖ్యఅర్చకుడు మురళీమోహన్‌శర్మ, అర్చకుడు రాజీవ్‌శర్మ, వేదపండితులు, ఆలయ పర్యవేక్షకులు కే విజయకుమారి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోనకల్లులో..

బోనకల్లు, అక్టోబర్24: విజయదశమిని పురస్కరించుకుని మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో దుర్గాదేవీకి పూజలు నిర్వహించారు. మండలంలోని 22 గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి 9 రోజులు పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.

ముదిగొండలో..

ముదిగొండ, అక్టోబర్ 24: విజయ దశమి పండుగను మండలంలో మంగళవారం నిర్వహించారు. దేవి నవరాత్రుల సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద భక్తులు తొమ్మిది రోజులు పూజలు చేశారు. అనంతరం దశమి రోజు ప్రత్యేక పూజలు చేసి దసరా ప్రత్యేకత అయిన జమ్మిరాత నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గజ్జెల నాగరాజు, సిబ్బంది ఆయుధ పూజ చేశారు.

చింతకానిలో..

చింతకాని, అక్టోబర్ 24: మండల వ్యాప్తంగా విజయ దశమి వేడుకలు సోమ, మంగళవారాలు జరిగాయి. నాగులవంచ గ్రామంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షురాలు వంకాయలపాటి మమత దుర్గాదేవికి పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో జమ్మిచెట్టు వద్దకు కుటుంబ సభ్యులు చేరుకోని ఆయుధాలకు, చెట్టుకు పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో రావణ దహనం చేశారు.

మధిర టౌన్: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు, ముదిగొండ: ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై నాగరాజు

కమల్‌రాజు గెలుపు కోరుతూ ప్రచారం

ఎర్రుపాలెం: పెగళ్లపాడులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, అక్టోబర్ 24: జడ్పీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ చావా రామకృష్ణ, ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పెగళ్లపాడు, మామునూరు, మీనవోలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి కమలరాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శిరీష, జడ్పీటీసీ శీలం కవిత, నాయకులు మొగిలి అప్పారావు, బాలరాఘవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, సాంబశివరావు, సుజాత, రామకోటయ్య, కిశోర్‌బాబు, భాస్కర్, స్టాలిన్, తోట శ్రీను, రామకృష్ణ, ముస్తఫా, వెంకటేశ్వర్లు, నాగయ్య పాల్గొన్నారు.

లింగాల విజయాన్ని కోరుతూ పూజలు

చింతకాని: లచ్చగూడెంలో..

చింతకాని, అక్టోబర్ 24: జడ్పీ చైర్మన్, మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపును కాంక్షిస్తూ పలు గ్రామాల్లో విజయదశమిని పురస్కరించుకుని పూజలు చేసి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ నాయకులు, బూత్ కన్వీనర్లు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు సమితి నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు

బోనకల్లు: బ్రాహ్మణపల్లిలో మహిళలతో కలిసి కోలాట నృత్యాలు చేస్తున్న లింగాల కమల్‌రాజు

బోనకల్లు, అక్టోబర్24: బతుకమ్మ వేడుకలను మండలంలో నిర్వహించారు. పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా అంటూ బతుకమ్మ ఆడిపాడి సమీప చెరువుల్లో, కాలువల్లో నిమజ్జనం చేశారు. బ్రాహ్మణపల్లిలో బతుకమ్మ వేడుకల్లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పాల్గొని మహిళలు కలిసి నృత్యాలు చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, ఎంపీటీసీ సునీత, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వంగాల కృష్ణ, మాజీ సర్పంచ్ నర్వోత్తమరెడ్డి, బోనకల్లు యువజన ఉపాధ్యక్షుడు గుడిద శ్రీరామ్, నాయకులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం: కొత్తపాలెంలోబతుకమ్మతో మహిళలు, గ్రామస్తులు

ఎర్రుపాలెం, అక్టోబర్24: మండల వ్యాప్తంగా మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని కోలాట నృత్యాలు చేశారు. కొత్తపాలెంలో 9 అడుగుల బతుకమ్మను సుందరంగా తీర్చిదిద్దారు. తొలుత అమ్మవారి విగ్రహాలను గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని జరిపారు.

పోలీసుస్టేషన్‌లో ఆయుధపూజ

ఆయుధపూజ చేస్తున్న సీఐ మోహన్‌బాబు

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 24: దసరా పర్వదినం సందర్భంగా సోమవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

వాహన తనిఖీ చేస్తున్న ఎస్సై రాజేందర్

చింతకాని, అక్టోబర్ 24: వాహనదారులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై ఆలకుంట రాజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని జగన్నాధపురం, లచ్చగూడెం, రామకృష్ణాపురం గ్రామాల వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం ఏ వ్యక్తి వద్ద అయినా రూ.50వేలకు పైన నగదు ఉంటే తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, లేనట్లయితే సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌ఫెడ్ కనెక్షన్ సెంటర్ ప్రారంభం

వేంసూరు, అక్టోబర్ 24: మండలంలోని మర్లపాడు గ్రామంలో వేంసూరు రోడ్డులోని శ్రీశ్రీనివాస వే బ్రిడ్జిలో విజయ దశమి సందర్భంగా డివిజన్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ ఆధ్వర్యంలో నూతనంగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ వారి ఫ్రూట్ (ఆయిల్ ఫాం గెలలు) కనెక్షన్ సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫెడ్ సెంటర్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అశ్వారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్ జీ కల్యాణిగౌడ్, జిల్లా మేనేజర్ జేవీఎస్ డీభారతి, ఫీల్డ్‌ఆఫీసర్ కృష్ణారావు, నవ్య, నాగలక్ష్మి పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ వ్యక్తి మృతి

చింతకాని, అక్టోబర్ 24: కారు, ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ మండలం మష్టికుంట్ల గ్రామానికి చెందిన దుగ్గి స్వామి (48) సొంత పనుల నిమిత్తం చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి వచ్చి పనులు ముగించుకుని స్వగ్రామం వెళ్తున్నాడు. ఈ క్రమంలో జగన్నాధపురం గ్రామ సమీపంలో బోనకల్–ఖమ్మం రోడ్డుపై ఎదురుగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. కారు పల్టీలు కొట్టి పక్కనే ఉన్న గోతిలోకి పడడంతో కారులో ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటన స్థలాన్ని వైరా సీఐ ఎన్ సాగర్, ఎస్సై రాజేందర్ పరిశీలించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మద్యం పట్టివేత

చింతకాని, అక్టోబర్ 24: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బెల్టు షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని ఎస్సై ఆలకుంట రాజేందర్ సిబ్బందితో కలసి సోమవారం రాత్రి పట్టుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ రూ.10,890లు ఉంటుందని, మద్యాన్ని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించామని, షాపు యజమానిపై కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు.

రూ.5.5 లక్షలు పట్టివేత

వేంసూరు, అక్టోబర్ 24: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని వెంకటాపురం చెక్‌పోస్టు వద్ద ఎస్సై వీరప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తుండగా నాలుగు వాహనాలు నుంచి అనుమతులు లేకుండా తీసుకెళ్తున్న రూ.5.5 లక్షల నగదును పట్టుకున్నారు. రూ.50 వేలకు మించి అనుమతులు లేకుండా నగదును తీసుకెళ్తే వాటిని సీజ్ చేస్తామని ఎస్సై తెలిపారు.

నిత్యావసర సరుకులు అందజేత

బియ్యం, నిత్యావసర సరుకులు అందజేస్తున్న చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ సుధారాణి

పెనుబల్లి, అక్టోబర్ 24: సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకళ్ల సుధారాణి, మండలంలోని నాయకులగూడెం గ్రామానికి చెందిన రాసా రాఘవులు, వెలిగిని రత్తమ్మ, దుంప ముత్తమ్మ, రాజమ్మ, పోతిని చిట్టెమ్మ, రాజని, మంగమ్మ, కిన్నెర లక్ష్మి, పోతిన్ని మహాలక్ష్మి మంగళవారం పేద మహిళలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కోదండ రామాలయానికి శ్రీరామరథం బహూకరణ

శ్రీరామరథాన్ని ఊరేగిస్తున్న దాతలు, భక్తులు

తల్లాడ, అక్టోబర్ 24: మండలంలోని రామానుజవరం గ్రామంలోని కోదండ రామాలయానికి విజయదశమిని పురస్కరించుకొని కోదండ రామాలయ ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపుగా తీసుకెళ్లే రథాన్ని శ్రీరామరథంగా నామకరణం చేసి రామానుజవరం గ్రామానికి చెందిన చిట్యాల శ్రీనివాసాచారి, సావిత్రి దంపతులు ఆలయ కమిటీకి మంగళవారం అందజేశారు. శ్రీరామ రథానికి పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల దంపతులకు నూతన వస్త్రాలను బహూకరించి ఆశీర్వదించి దీవించారు. అనంతరం విజయదశమి సందర్భంగా గ్రామపుర వీధుల్లో శ్రీరామరథాన్ని కోలాట మహిళలు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కోలాట మహిళలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం

మధిరటౌన్, అక్టోబర్ 24: పట్టణంలోని స్వామి అయ్యప్ప ఆలయంలో భక్తుల సహకారంతో ఈ నెల 25నుంచి డిసెంబర్ 27 వరకు అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. మాలధారులు అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.